




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 19 జులై 2025 - పేజీలు 8


# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

- ఏపీలో పరిశోధనలు చేయండి పెట్టుబడులు పెట్టండి
- తక్కువ వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయండి
- రెండు రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- (ఏపీలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్ల ఒప్పందాలు





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ..” గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం.తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్?పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్? పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది.

మిగతా 3లో

# ఆహార నాణ్యత తనిఖీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశం**

**మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల బృంద సమావేశం**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల బృందం సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశానికి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షత వహించగా, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

మిగతా 3లో

# చంద్రబాబు నాయకత్వం ఏపీకి వరం

- విజనరీ లీడర్ తో ఏపీలో సుపరిపాలన
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ను అధోగతి నుంచి అద్భుతమైన రాష్ట్రంగా తీర్చుదిద్దుతున్నామని, అందుకే రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం వరమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. “సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు” కార్యక్రమంలో భాగంగా నగరంలోని 57వ డివిజన్ లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు నసీర్ కు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నసీర్ అన్ని వీధుల్లో పర్యటిస్తూ ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ ముందుకు కదిలారు. స్థానిక

మిగతా 3లో



# వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కోసం స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**నరసరావు పేట, మేజర్ న్యూస్:** శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కోసం స్థల పరిశీలనలో పాల్గొన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ప్రతిపాదనల మేరకు 20 ఎకరాల స్థలం కోసం నాగార్జున సాగర్ ప్రాజెక్టు సమీపంలోని విజయపురి సౌత్ గ్రామంలో పర్యటించారు. ప్రాజెక్టుకు అనువైన స్థలం ఏ శాఖ పరిధిలోకి వస్తుందో తేల్చి అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ కిరణ్, ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న ఉచిత మెగా వైద్య శిబిరం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈనెల 20వ తేదీన మంగళగిరి శ్రీ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఏషియన్ వ్యాస్కులర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు పూసపాటి సాయి కృష్ణ తెలిపారు. పాఠశాలలో శుక్రవారం ఆయన వైద్య శిబిరానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరుగుతుందన్నారు. శిబిరంలో సాధారణ వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, దంత పరీక్షలు, రక్తనాళాలకు సంబంధించిన వైద్య సేవలు అందించబడతాయన్నారు. శిబిరంలో సుమారు ఐదువేల రూపాయల విలువైన రక్తనాళాలకు సంబంధించిన కలర్ డాప్లర్ పరీక్ష ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. కావున పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ డాక్టర్ రాయపాటి రామారావు, హాస్పటల్ మార్కెటింగ్ మేనేజర్ వీ నవీన్ పాల్గొన్నారు.






# మంత్రి లోకేష్ సాయంతో నిలబడిన చిన్నారి ప్రాణం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తూ మంత్రి నారా లోకేష్ చేస్తున్న సాయంతో ఓ చిన్నారి ప్రాణం నిలబడింది. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన గజ్జల దీపునాయుడు అనే చిన్నారి పుట్టుకతోనే లివర్ సమస్యలతో ఇబ్బంది పడ్డాడు. ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ. 20 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. మదనపల్లె ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ కింద రూ. 10 లక్షలకు ఎల్‌వోసీ మంజూరు చేయగా అధిక మొత్తం అవసరం కావడంతో చిన్నారి తల్లిదండ్రులు మంత్రి లోకేష్ ను శుక్రవారం కలవగా వైద్యసాయంగా రూ. 15 లక్షల వరకు పెంచి ఎల్ఓసీ మంజూరు చేశారు. లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్ అనంతరం ఆ బాలుడు పూర్తిగా కోలుకున్నాడు. తమ కుమారుడికి ప్రాణభిక్ష పెట్టిన మంత్రి లోకేష్‌కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# కాజలో డ్రైనేజీ లేక రోడ్డుపైన నిలిచిన వర్షపు నీరు

**– కాజలో డ్రైనేజీ లేక.. రోడ్లపై నిలిచిన వర్షపు నీరు..!**
**– వాహనదారుల ఇక్కట్లు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగర పాలకసంస్థ సంస్థ పరిధి కాజ వెంకటరెడ్డి పాలెం అండర్ పాస్ వద్ద వర్షపు నీరు పోయే దారిలేక రోడ్లపైనే నీరు నిలిచి పోవడంతో రాకపోకలు సాగించే పౌరులు,వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు. చినుకు పడిన ప్రతిసారీ ఇక్కడ ఇదే సమస్య. అయినా నగరపాలక సంస్థ అధికారులు కాని, ఎన్ హెచ్ అధికారులు కాని పట్టించు కోవడంలేదని ప్రజానీకం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలీన గ్రామాలపై తొలినుంచి అధికారులు ఏమాత్రం శ్రద్ధ చూపడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా కాజలో డ్రైనేజీ నిర్మించి సమస్య పరిష్కరించాలని పలువురు ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# ఆర్యవైశ్యులకు అన్నింటా అగ్రతాంబూలం




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** నాడు కన్నా లక్ష్మీనారాయణ గెలుపులో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని, నేడు ఆర్యవైశ్యుల కు అన్నింటా అగ్రతాంబూలం దక్కిందని సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కొల్లిపర కాశీ విశ్వనాథం అన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కళ్యాణ మండలంలో ఆర్య వైశ్య చలివేంద్ర సంఘము ఆద్వర్యంలో ఇటీవల నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులు పొందిన వారికి చిరు సత్కారం చేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ కోశాధికారి దేవతి శివప్రసాద్, క్లస్టర్ గా మాడిశెట్టి అప్పారావు, వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా పోతుగంటి నరసింహారావు, అచ్చంపేట రోడ్డులో ఉన్న శివాలయం అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఆతుకూరి జీవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యొక్క విజయం లో ఆర్యవైశ్యులు పాత్ర చాలా కీలకమని, ముఖ్యంగా కన్నా లక్ష్మీనారాయణ విజయంలో ఆర్య వైశ్య సామాజిక వర్గం పాత్ర కీలకమన్నారు. కావున కన్నా లక్ష్మీనారాయణ ఆర్య వైశ్య సామాజిక వర్గానికి చెందిన వారికి అన్నిట అగ్రతాంబూలం వేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనేకమంది ఆర్య వైశ్య చలివేంద్ర సంఘము కమిటీ సభ్యులు, పెద్దల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పెనమలూరు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం దుర్గా భవానీకి మెమోంటో అందజేస్తున్న రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్

- పెనమలూరు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం దుర్గా భవానిని 'షైనింగ్ టీచర్' పేరుతో ఘనంగా సత్కరించిన మంత్రి లోకేష్
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచడమే లక్ష్యం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచి తద్వారా ప్రవేశాలు పెంచడమే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తన నిబద్ధతతో కృష్ణా జిల్లా పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అద్భుత ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయురాలు యలమంచిలి దుర్గా భవానిని 'షైనింగ్ టీచర్' పేరుతో ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ శుక్రవారం శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మా లక్ష్యం ఒక్కటే, వచ్చే నాలుగేళ్లలో ప్రైవేటు స్కూల్స్ అడ్మిషన్లు తగ్గాలి. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగాలి. ప్రభుత్వ పాఠశాలల ముందు అడ్మిషన్స్ క్లోజ్డ్ అని బోర్డులు ఉండాలనేదే మా లక్ష్యం. అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య అందిస్తారని తల్లిదండ్రులు నమ్ముతారు. అప్పుడే మనం నిజంగా సాధించినవారమవుతాం. ఇందుకోసం చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు.



**విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దుర్గా భవాని కృషి:**

కృష్ణా జిల్లా పెనమలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా గత ఐదేళ్లు పనిచేసిన యలమంచిలి దుర్గాభవాని వృత్తి పట్ల నిబద్ధత చూపి విద్యార్థులను సమున్నతంగా తీర్చిదిద్దారు. 2025 ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో 54 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ఏడుగురు విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐఐటీల్లో ప్రవేశాలు పొందారు. వరుసగా మూడేళ్ల పాటు పదుల సంఖ్యలో విద్యార్థులు ఎన్‌ఎమ్‌ఎమ్ స్కాలర్ షిప్ సాధించారు. రాష్ట్రంలో మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ఈవెంట్ నిర్వహించారు. పీఎంశ్రీ యోజన పథకం కింద పాఠశాల ఎంపికైంది. కమ్యునిటీ మొబిలైజేషన్ ద్వారా వాల్ ఆర్ట్స్, డ్యాన్స్, మ్యూజిక్ క్లాస్ లు, కంప్యూటర్ శిక్షణ అందించారు. ఆమె ఆధ్వర్యంలో పాఠశాల వినూత్న ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచింది. అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు తాము నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలకు వారే వినూత్న పరిష్కారాలు కనుగొంటారు. తడిచిన ధాన్యం ఆరబోసే యంత్రంతో పాటు ఐరెన్ బాక్స్ హీట్ కంట్రోల్ ఇన్ క్లైన్, పాఠశాలలో చెత్తను శుభ్రం చేసేందుకు పాతవస్తువుల నుంచి బ్లోయర్ తయారీ, ఆల్కహాల్ సెన్సింగ్ హెల్మెట్ వంటి నవీన ఆవిష్కరణలను విద్యార్థులు రూపొందించారు.

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సలహాలు సూచనలు స్వీకరించిన మంత్రి లోకేష్:**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానోపాధ్యాయురాలు దుర్గా భవాని నుంచి విద్య, ఐటీ శాఖల మంత్రి ఈ సందర్భంగా సలహాలు, సూచనలు స్వీకరించారు. అద్భుతమైన పనితీరుతో ఉపాధ్యాయులందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకునేందుకే ఉపాధ్యాయులను నేరుగా కలవాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మొదటి ఏడాదిలో సంస్కరణలు చేపట్టామని, అవి అమలయ్యే తీరు క్షేత్రస్థాయిలో పనిచేసే ఉపాధ్యాయులకే తెలుస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ముఖ్యమేనని, వచ్చే నాలుగేళ్లు విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృష్టిసారిస్తామన్నారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ (లీప్) ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని, ఇందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం కావాలని తెలిపారు.

# పేద ప్రజలపై భారాలు మోపే విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలి

**– సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** పేద మధ్యతరగతి ప్రజలపై అధిక భారాలు మోపే విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించడం ఉపసంహరించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వలన విద్యుత్ వినియోగదారులపై మోయలేని అదనపు భారాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్నాయని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్ల అమలను తక్షణమే నిలిపివేయాలని ఇప్పటికే బిగించిన మీటర్లను తొలగించాలని తిరుపతయ్య డిమాండ్ చేశారు. ఈ విద్యుత్ స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఎ. ప్రభాకర్ మాట్లాడుతూ అదాని అంబానీలకు కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు దోచిపెడుతుందని ఆయన మండిపడ్డారు. ప్రజలపై స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని, ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వి వి జవహర్లాల్ మాట్లాడుతూ కేంద్రం ఆదానికి లాభం చేకూర్చేలా విద్యుత్ స్మార్ట్ మీటర్లను అన్ని రాష్ట్రాలలో అమలు జరుపుతుందని విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించటాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని



డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వలన ప్రజలపై అదనపు భారాలు పడుతున్నాయని వాటిని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని జవహర్లాల్ డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహనరావు, బాపనపల్లి శ్రీనివాసరావు, రాచకొండ శివ, ఏఐటియుసి ఆటో యూనియన్ నాయకులు బాపనపల్లి వెంకటేశ్వరరావు, రత్నకుమార్, రవి, సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, సిపిఐ ఎంఎల్ నాయకులు కూరపాటి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల పురుగు మందుల దుకాణాలపై విజిలెన్స్ శాఖ ఆకస్మిక దాడులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు ఈమని తదితర గ్రామాల్లో గల ఎరువుల ,పురుగుమందుల దుకాణాలపై మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు ,విజిలెన్స్ శాఖ అధికారులు. శుక్రవారం దాడులు నిర్వహించారు .రేవేంద్రపాడు గ్రామంలో గల సునీత ఎంటర్ప్రైజెస్, లలిత పరమేశ్వర ఎంటర్ప్రైజెస్ ,ఈమని గ్రామంలో గల జీవిత ట్రేడర్స్ విత్తన ఎరువుల పురుగుమందుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 23.60 లక్షల విలువ గల 82.39 క్వింటాళ్ల విత్తనాలు, 52 వేల రూపాయల విలువచేసే 110 కేజీల లీటర్ల ఎరువులు ,44 వేల విలువ గల 27.5 కేజీ లీటర్ల పురుగుమందుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు తెలిపారు. ఈ దాడులలో ఏడిఏ పిటిఎల్ సిహెచ్. తిరుమలాదేవి ,విజిలెన్స్ సిఐ సిహెచ్ .రవిబాబు గుంటూరు మండల వ్యవసాయ అధికారి బి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





# సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరైన లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ రెంటపాళ్ళ పర్యటన నేపథ్యంలో శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డిపై వరుస కేసులు నమోదయ్యాయి. ఒకే రోజు.. ఒకటే కార్యక్రమం.. కానీ చిత్రంగా మూడు వేరువేరు పోలీసు స్టేషన్లలో అక్రమంగా కేసులు కట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించారనీ.. అనుమతి లేకుండా జన సమీకరణ చేశారనీ.. గుంటూరు నగరం పాలెం పోలీస్ స్టేషన్‌లో తొలుత కేసు నమోదైంది. తర్వాత వీటికి అదనంగా డీజే ఏర్పాటు అంశాన్ని కూడా జోడించి సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు చేశారు. తాజాగా ఇవే ఆరోపణలతో సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో మూడో కేసు ఫైల్ చేశారు. ఈ అసత్య ఆరోపణలతో జూన్ 21వ తేదీన గుంటూరు నగరం పాలెం పోలీసులు మొదట ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డికి 41 నోటీసు అందజేశారు. అనంతరం సత్తెనపల్లి పట్టణ పోలీసులు ఇచ్చిన నోటీసులకు అనుగుణంగా ఆయన ఈ నెల 11వ తేదీన సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. అయితే ఆ సందర్భంలో 41 నోటీసు ఇచ్చి పంపించేశారు కానీ.. ఎక్కడా కూడా రెండో కేసు అంశం అసలు ప్రస్తావనకే రాలేదు. మరి తర్వాత ఏం జరిగిందో ఏమో తాజాగా సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో రెండో కేసు నమోదు చేసి హడావుడిగా మళ్ళీ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి విచారణ నిమిత్తం హాజరయ్యారు. అయితే ఒకే రోజు ఒకే విషయంపై మూడు వేరువేరు పోలీస్ స్టేషన్‌లలో అక్రమంగా కేసు నమోదు చేయడం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇది చాలా విడ్డూరంగానూ.. కక్షపూరితంగానూ.. ఉందని పలువురు ప్రజాస్వామ్యవాదులు ఖండిస్తున్నారు.



# అక్షర ఆంధ్ర కార్యకమాన్ని విజయవంతం చేయండి

**వయోజన విద్య : ఉపసంచాలకులు ఆంజనేయులు ఆదేశం**




**నరసరావుపేట, మేజర్ న్యూస్ పల్నాడు జిల్లా :** నరసరావుపేటలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని వయోజన విద్యాశాఖ ఉపసంచాలకు లు ఆంజనేయులు కోరారు. శుక్రవారంజిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) నందు అక్షర ఆంధ్ర కార్యక్రమం పై జిల్లాస్థాయి అధికారుల కు కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. వయోజన విద్య ఉపసంచాలకల మాట్లాడుతూ జిల్లాలోని నిరక్షరాస్యులైన మహిళలకు మరియు పురుషులకు అక్షర ఆంధ్రలో భాగంగా చదువు నేర్పించే కార్యక్రమం (చదవడం, రాయడం, చిన్న చిన్న లెక్కలు చేయడం) డిజిటల్ లిటరసీ మరియు ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమములను విజయవంతంగా అమలు చేయుటకు లైన్ డిపార్ట్మెంట్స్ అందరు బాగా పనిచేయాలని అన్నారు. అదే విధంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పి.డి ఝాన్సీ రాణి,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ తరపున (వీరస్వామి, డిపిఎం),ఐసిడిఎస్ పి.డి తరపున అరుణ,డిపిఓ, డీఈవో చంద్రకళ,డి.పి. ఆర్.ఓ,జి.ఎస్.డబ్ల్యూ. ఎస్,వెంకట్ రెడ్డి,డి.ఎం. హెచ్.ఓ. రవి, డ్వామా పి.డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ప్రతి ఒక్క అధికారి ఇందుకు సహకరించాలని కోరడం జరిగినది. ముఖ్యంగా నిరక్ష రాస్యులను, స్వచ్ఛంధ ముగా భోదన చేసే ఉపాద్యాయులను గుర్తించి, మ్యాచింగ్ బ్యాచింగ్ చేసి వాలంటీర్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లా వయోజన విద్య ఉపసంచాలకులు కే. ఆంజనేయులు మాట్లాడు తూ పల్నాడు జిల్లాకు అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 1,27565 మందిని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ గా ఇచ్చారని, ఈ టార్గెట్ ను విజయవంతంగా పూర్తి చేయడానికి జిల్లాలోని లైన్ డిపార్ట్మెంట్స్ అయిన,డి.ఆర్.డి.ఎ పి.డి, మెప్మా పి.డి, డ్వామా పి.డి, డీ.ఈ.వో, డీ.పి.వో పి.డి, ఐ.సి.డి.ఎస్.పీ.డీ, డి.పి.ఆర్.ఓ, డి.ఎం.హెచ్. ఓ. తదితర అధికారు లందరూ వారి సంపూ ర్ణమైన సహాయ సహకారా లు అందించాలని, అదే విధంగా వారి మండల, గ్రామ స్థాయి మరియు క్షేత్ర స్థాయి సిబ్బంది కూడా సహకరించాలని, అందరి సహకారంతో ఆగస్టు 7న అక్షరాస్యత కేంద్రాలు ప్రారంభించి మార్చి చివరి నాటికి విజయవంతంగా, నిరక్షరాస్య మహిళలకు మరియు పురుషులకు టార్గెట్ ప్రకారంగా విద్య నేర్పించి, మార్చి నెలలో నిర్వహించే ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞాన మదింపు పరీక్షా నిర్వహణకు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించా లని కోరడం జరిగినది. వయోజన విద్యాశాఖ తరపున నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరికి 2 వాచకాలు, వర్క్ షీట్స్ మరియు దృశ్య శ్రవణ వీడియోలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లను ఎంపిక చేసి నిరక్షరాస్య మహిళలను మ్యాచింగ్ బ్యాచింగ్ చేసి అనగా ఒక వాలంటీర్ కు పది మంది నిరక్షరా స్యులను జత చేసి జూలై 26వ తారీకు లోగా సమగ్రంగా నివేదికలు అందజేయాలని ఈ సందర్భంగా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఆంజనేయులు అధికారు లందరినీ కోరారు.

# ఆహార నాణ్యత తనిఖీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**మొదటిపేజి తరువాయి**

మాట్లాడుతూ, ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలపై రోజువారీ సమీక్ష, ఎప్పటికప్పుడు నియంత్రణ చర్యలు. తీసుకుంటున్నామన్నారు. ద్రవ్యోల్బణ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ వరిపై మార్కెట్ రుసుమును 2% నుండి 1% కి తగ్గించే ప్రతిపాదనపై చర్చించినట్లు చెప్పారు. టమాటా ఉత్పత్తి పై బేరీజు వేసుకుంటూ ధరలను నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించారు. సిబ్బంది కొరత నివారించేందుకు ఇతర శాఖల నుంచి అర్హులైన ఉద్యోగులను శిక్షణతో నియమించాలని. సూచించారు. తూనికలు కొలతల శాఖ ఫుడ్ సేఫ్టీ విభాగం సంయుక్తంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల్లో ఆహార నాణ్యతపై అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవగాహన కల్పించి, సన్న రకం ధాన్యం సాగు చేయించేందుకు వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

**మొదటిపేజి తరువాయి**

ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్‌తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**గ్రీన్ హైడ్రోజన్..గేమ్ ఛేంజర్**

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. 160 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని ఏపీ నిర్దేశించుకుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 3 గిగావాట్ల సామర్థ్యంతో ఎలక్ట్రోలైజర్ల ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తితో పాటు ఏపీలో సౌర, పవన, పంప్డ్ విద్యుత్ ఉత్పత్తికి అపారమైన వనరులు ఉన్నాయని స్పష్టం చేశారు. అమరావతిలో కృత్రిమ మేధ కేంద్రంగా క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని.. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని.. ఏడాది తర్వాత డిక్లరేష%ష్ట్ర%న్ అమలు పై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

**గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు**

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్సఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. అలాగే కేఎస్ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె.సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

# చంద్రబాబు నాయకత్వం ఏపీకి వరం

**మొదటిపేజి తరువాయి**

సమస్యలపై ప్రజలతోపాటు ఆ ప్రాంతానికి చెందిన నాయకులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధిలో సరికొత్త చరిత్ర లిఖిస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రాంతవాసుల కల నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణాన్ని అత్యంత వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందించబోతున్నామని తెలిపారు. 19వ తేదీన నందివెలుగు బ్రిడ్జి శంకుస్థాపనకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ బ్రిడ్జి నిర్మాణం డెల్టా- గుంటూరు ప్రాంతానికి అనుసంధానంగా ఉంటుందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గుంటూరు నగరం మళ్లీ అభివృద్ధి పథాన పయనిస్తోందని చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో యూజీడీ పనుల అలసత్వం, విపరీతమైన అవినీతి, చేతగానితనంలో నగరాభివృద్ధి 20 ఏళ్లు వెళ్లిందని విమర్శించారు. అప్పటి నాయకులు ఎమ్మెల్యే పదవిని కేవలం వ్యాపారాలకు మాత్రమే ఉపయోగించుకున్నారని, అందుకే గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధిలో అట్టడుగుకు వెళ్లిందని పేర్కొన్నారు. కేవలం ఏడాది కాలంలో నియోజకవర్గంలో ప్రతి ప్రాంతంపై ప్రత్యేక కార్యాచరణ ద్వారా అభివృద్ధి అడుగులు వేశామని తెలిపారు. క్రమపద్ధతిలో అన్ని వార్డుల్లో సమగ్ర ప్రగతి సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజా మాస్టర్, డిప్యూటీ మేయర్ సజీలా, బత్తిన శంకర్, ముకుందరావు, గుడిపల్లి వాణి, వేములకొండ శ్రీనివాస్, ఎర్రగోపు నాగేశ్వరరావు, సముద్రాల గణేష్, పాడిబండ్ల బలరాం, ఖాదర్, అరవపల్లి శ్రీను, రమేష్, మీరావాలి, చల్లా ఉమా, గుడిపల్లి నవీన్, నారాయణ, ఆదం షఫీ, గొడుగు శంకర్, హుస్సేన్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# గుడిపూడిలో రైతులకు శిక్షణ






**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలములోని గుడిపూడి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం, పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి బి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి,మిరప మరియు వరి పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్టె పైరులు అయిన జనుము, జీలుగ, పిల్లిపేసర పంటలు సాగు చేసుకొని పూత దశలో భూమిలో కలియ దున్నుకోవాలని సూచించారు. మిరప సాగు చేసే రైతులు షేడ్ నెట్‌లలో నారు పెంచుకోవాలని మరియు విత్తన శుద్ధి చేసుకోవటం ద్వారా పంట మొదటి దశ నుండే సంక్రమించే చీడ పీడలు నివారించవచ్చు అని సూచించారు. పల్నాడు జిల్లా రైతు శిక్షణా కేంద్రం నుండి విచ్చేసిన డి డి ఏ ఎం. శివ కుమారి మాట్లాడుతూ ఆఖరి దుక్కిలో ఫాస్ఫరస్ ఎరువులు వేసుకోవాలని సూచించారు, వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది ఆరోగ్యవంతమైన పంటను సాగు చేయవచ్చునని తెలియ జేశారు. జీవన ఎరువులైన ఫాస్ఫరస్ సాలుబులైజింగ్ బాక్టీరియా, అజోల్లా, వామ్ జీవన ఎరువులు వాడుకొని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకోవాలి అని సూచించారు. వరి పంటను సాగు చేసే రైతులు వరి విత్తనాలు నారు మడిలో చల్లుకునే ముందు శిలీంద్ర నాశిని కార్బెండిజం 3గ్రా. కేజీ వరి విత్తనాలకు విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా విత్తన దశ నుండే పంటకు సంక్రమించే వ్యాధులను నివారించవచ్చు అని తెలియజేశారు. పల్నాడు జిల్లా రైతు శిక్షణా కేంద్రం నుండి విచ్చేసిన వ్యవసాయ అధికారిణి ఎం అరుణ మాట్లాడుతూ తొలకరి వర్షాలకు నవధాన్యాలు ను సాగు చేసుకొని పూత దశలో భూమిలో కలియ దున్నుకోవాలని సూచించారు దీని వలన భూమిలో సూక్ష్మ జీవులు బాగా అభివృద్ధి చెంది భూమి సారవంతం చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆహార భద్రతా పథకం కింద 100% సబ్సిడీ ద్వారా ప్రభుత్వం వారు అందజేసిన మినుములు మరియు కంది విత్తనాలు చిరు సంచులు కొంత మంది రైతులకు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపూడి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి




**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కాంట్రాక్ట్ అవుట్ సోర్స్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కు మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు కార్మికులు. ధర్నాను సీఐటీయు జిల్లా కార్యదర్శి బాబు ప్రసాద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 1 వ తేదీన డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి రాష్ట్ర యూనియన్ నాయకులు సమ్మె నోటీసు ఇచ్చారని తెలిపారు. 2018 లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్స్ కార్మికులు కు పర్మినెంటు ఉద్యోగులుగా చేస్తూ వారికి సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చారన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం. దానిని అమలు చేయలేదన్నారు. 2024లో జీవో నెం 36 ద్వారా కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఈ సందర్భంగా స్పందించాలని సమ్మె పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. వివిధ కార్మిక సంఘాలు ప్రజా సంఘాల ప్రతి పక్ష పార్టీలు కార్మికుల కోర్కెలు కు మద్దతు తెలపాలని కోరారు. సీఐటీయు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు %జణహీూ% సిడిఎంఏ కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు స్తంభన చేస్తారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మెకు పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో కిరణ్ కుమార్, శ్రీధర్, చక్ర వర్తి, జి గోపి, దిలీప్ కుమార్, కరీముల్లా, ప్రదీప్ కుమార్, యల్లమాటి అశోక్, కె ప్రశాంతి, ఎం సునీల్ కుమార్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తయారీ సంస్థలు గ్రీన్ హైడ్రోజన్ పై దృష్టి సారించాలి

- తక్కువ ఖర్చుతో హరిత ఇంధనం ఉత్పత్తి చేయాలి
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబునాయుడు పిలుపు
- రెండు హరిత ఇంధనం తయారీ కంపెనీలతో ఎంవోయూ







**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గ్లోబల్ వార్మింగ్ కారణంగా గ్రీన్ హైడ్రోజన్ కు ప్రాముఖ్యత పెరిగిందనీ, విద్యుత్ తయారీ సంస్థలు హరిత ఇంధనం తయారీ, నిల్వలపై దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. నీరుకొండలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం జాతీయ స్థాయి గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్-2025 జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన సీఎం చంద్రబాబునాయుడు సదస్సును ప్రారంభించి పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేస్తోన్న నిపుణులనుద్దేశించి ప్రసంగించారు. వాతావరణాన్ని కలుషితం చేస్తున్న శిలాజ ఇందనాలకు ప్రత్యామ్నాయం గ్రీన్ హైడ్రోజన్ గా పేర్కొంటూ తక్కువ ఖర్చుతో హరిత ఇందనం తయారీ విరివిగా జరగాలని సూచించారు.

**ప్రధాన మంత్రి మోదీ 2030 నాటికి 500 గిగావాట్ల నాన్ ఫాజిల్ ఫ్యుయల్ :**

ఎనర్జీని ఉత్పత్తి చేయాలనీ, లక్ష్యాలు నిర్దేశించిన నేపథ్యంలో విద్యుత్ తయారీ సంస్థలు, పరిశోధకులు, పెట్టుబడిదారులు గ్రీన్ హైడ్రోజన్ పై దృష్టి సారించాల్సి ఉందన్నారు. సోలార్, విండ్ పవర్లను కూడా పెంచాలని సూచిస్తూ.. గ్రీన్ హైడ్రోజన్ సదస్సును ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యాన్ని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పి సత్యనారాయణన్ స్వాగతోపన్యాసం చేస్తూ గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోదనలతో పాటు ఉత్పత్తికి ముందుకు వచ్చే పరిశ్రమలకు సాంకేతిక సహకారం అందించేందుకు ఎస్ఆర్ఎం వర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. నీతి ఆయోగ్ మెంబర్ డాక్టర్ వీకే సారస్వత్ మాట్లాడుతూ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి కేంద్రం లక్ష్యాలను నిర్దేశించి నిధుల కేటాయింపు జరిపిందన్నారు.. గ్రీన్ హైడ్రోజన్ తయారీ, నిల్వలకు దోహదపడే సంస్థలకు కేంద్రం వివిధ రూపాల్లో సహకారం అందిస్తుందన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, హరిత ఇంధనం తయారీ విషయంలో మన దేశం అగ్రదేశాలతో పోటీ పడాల్సి ఉందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పెట్టుబడులతో ముందుకు రావాలని కోరారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారం యూనివర్శిటీలో ఇన్నోవేషన్ సెంటర్ను ప్రారంభించనున్నామనీ, భవిష్యత్లో హైడ్రోజన్ పవర్ ట్రైన్, కార్లను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్ను, జేకే ఎస్ హెచ్, హిమ్ను కంపెనీలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుదుర్చుకున్న రెండు ఎంవోయూ పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబునాయుడు, రెన్యూవబుల్ ఎనర్జీ కార్పొరేషన్ ఎండీ కమలాకర్ బాబులు పత్రాలను అందుకోగా ఆయా కంపెనీ. ప్రతినిధి గాల్ బాగిన్ ఎంవోయూ పత్రాలను స్వీకరించారు. మచిలీపట్నం కృష్ణపట్నంల మధ్య ఏర్పాటు చేయనున్న ఈ రెండు ప్రాజెక్టుల వల్ల 10 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా వేశారు. సదస్సుకు ఆరగంట ముందు సీఎం చంద్రబాబునాయుడు వివిధ పరిశ్రమం మేనేజింగ్ డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమై గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, అనుకూల పరిస్థితులు, అవసరమైన సహకారం పై చర్చించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. సీఎం చంద్రబాబు నీతి అయోగ్ మెంబర్ డాక్టర్ వీరే సారస్వతు. కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసానీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, సినర్జన్ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రణవ్ తంతి, సీఎస్ ఐఆర్ డైరెక్టర్ ఆశిష్ లేలే, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ భార్గవ్ తేజ, సట్ కలెక్టర్ సంజన తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు

**– కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పై తెదేపా నాయకులు, కార్యకర్తల దాడి హేయం : వైఎస్సార్సీపీ మహిళా నేతల ధ్వజం**





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోందని వైయస్ఆర్సీపీ మహిళా నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వైయస్సార్ సీపీ మహిళా విభాగం నేతలు మాట్లాడారు. కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పై తెదేపా నాయకులు కార్యకర్తలు దాడికి పాల్పడి వారం రోజులు గడిచినా ఆమెకు న్యాయం జరగలేదన్నారు. మహిళలను గౌరవిస్తానని చెప్పే సీఎం చంద్రబాబు దాడికి గురైన ఉప్పాల హారిక కు ఇంతవరకు న్యాయం చేయలేకపోవడం బాధాకరమన్నారు. ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలకు గౌరవం ఇవ్వాలని, వారికి స్వేచ్ఛ స్వతంత్ర్యం ఉండాలని మాటలు చెప్పడమే తప్ప మహిళల పట్ల దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. మహిళల పట్ల దాడి సభ్య సమాజం తలదించుకునే ఘటన అని, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కే రక్షణ లేనప్పుడు సామాన్యులకు రక్షణ ఎక్కడ దొరుకుతుందని వారు వాపోయారు. మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ అంటూ వైఎస్ఆర్సిపి నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెడుతూ వారిపై దాడి చేయడమే పనిగా పెట్టుకోవడం సమంజసం కాదని హితవుపలికారు. హెూమ్ మంత్రి అనిత మహిళైఉండి మహిళల పట్ల దాడులు జరుగుతుంటే చూసి చూడనట్లు వ్యవహరించటం సరైన విధానం కాదని, మహిళలపై దాడులు చేసిన వారిని శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ సీపీ మహిళానేతలు చిలువూరు ఫిలోమినా, సంకే సునీత, పచ్చల రత్నకుమారి, మల్లవరపు సుధారాణి, దర్శి విజయ, పెండ్యాల సంసోనమ్మ, గోరా నాగ స్రవంతి, కలకోటి స్వరూపారాణి, తుమ్మ పద్మ, గుంటి రాజ్యలక్ష్మి, మిట్ట నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం

**– ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు హామీ**

**– ధాన్యం వ్యాపారి మోసంపై వినతి పత్రం అందజేసిన ఈమని రైతులు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ధాన్యం వ్యాపారి చేతిలో మోసపోయిన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన ధాన్యం వ్యాపారి మేడతోటి లక్ష్మణ్ కుమార్ (ఎల్.కె) అదే గ్రామానికి చెందిన కొంతమంది రైతులకు చెందిన మొక్కజొన్న, జొన్న, ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా ఎటో పారిపోయాడు. దీంతో బాధిత రైతులు దుగ్గిరాల పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తమకు సుమారు రూ. 40లక్షల వరకూ ధాన్యం వ్యాపారి లక్ష్మణ్ కుమార్ చెల్లించాల్సి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

శుక్రవారం ఈమని బాధిత రైతులు ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ఆయన స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ధాన్యం వ్యాపారి చేతిలో మోసపోయిన రైతుల విషయాన్ని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని బాధిత రైతులకు హామీ ఇచ్చారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం

- ప్రజల్లోకి వెళ్లి వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- జగన్ ప్రభుత్వ నిర్వాహకంతోనే విద్యుత్ భారాలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో హెూం మంత్రి వంగలపూడి అనితతో కలిసి శుక్రవారం నాడు మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 1.5 కోట్లతో నిర్మించిన జలాల్‌పురం – పరస రోడ్డును స్థానిక శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ తో కలిసి మంత్రులు ప్రారంభించారు. అనంతరం రూ. 1.75 కోట్లతో నిర్మించనున్న ఉంగుటూరు – కంభంపాడు రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుపరిపాలనలో – తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల అమల తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా క్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ప్రతీ పథకం కూడా అర్హులకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఎక్కడాలేని విధంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు ఏడాదికి రూ. 33,000 కోట్లతో పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఒకే రోజు రూ. 10,000 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మ ఒడి ద్వారా ఇద్దరు పిల్లలకు నగదు సహాయం చేస్తానని మాటిచ్చిన జగన్మోహన్ రెడ్డి., ఒక్కరికే అమ్మ ఒడి వేసి రాష్ట్రంలోని పిల్లల తల్లులందరినీ మోసం చేశాడని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. కుటుంబ సాధికార సారథులు (కేఎస్ఎస్) ప్రతి ఇంటికీ వెళ్లి పథకాల అమలు తీరును ప్రజలకు వివరించి, వైసీపీ నేతల దుష్ప్రచారాన్నితిప్పి కొట్టాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి లబ్ధి జరిగేలా చూడాలని కేఎస్ఎస్ లకు సూచించారు.

హింసా రాజకీయాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ దూరంగానే ఉంటుందని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడడం తగదని అన్నారు. పల్నాడులో సొంత కార్యకర్తను కారుతో తొక్కించి ఆస్పత్రిలో చేర్చకుండా పక్కన పడేసి వెళ్లిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అన్నారు. ఇటువంటి చర్యతో వైసీపీ కార్యకర్తల పట్ల, ప్రజల పట్ల జగన్ బాధ్యత ఏంటో అందరికీ అర్థమవుతుందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. ఇకనైనా వైసీపీ నేతలు రెచ్చగొట్టే చౌకబారు మాటలు మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ నేతలు తమ పంథా మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

**కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచలేదు...**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సుమారు 75 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కు ట్రాన్స్ ఫార్మర్, స్థంబాలతో కలిపి ప్రభుత్వానికి రూ. 2.40 లక్షల వ్యయం అవుతుందని, దీనితో పాటు జీవితకాలం అన్నదాతకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలు, నిర్లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను వెనక్కి తిప్పి పంపడం వల్లే ప్రస్తుతం... రాష్ట్ర ప్రజలు విద్యుత్ భారం మోయాల్సివస్తుందని ఆరోపించారు. ప్రజలందరికీ 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు రైతులకు పగటి పూటే 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రాములవార్ల దేవస్థానం పునః నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ రూ.5 లక్షల విరాళం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని 20వ వార్డు కొప్పురావు కాలనీలో పునః నిర్మించతలపెట్టిన హనుమత్ లక్ష్మణ సీతా సమేత శ్రీ రాములవార్ల దేవస్థానానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ రూ. 5 లక్షల విరాళం అందజేశారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ పంపించిన రూ. 5 లక్షల విరాళాన్ని స్థానిక నాయకులు శుక్రవారం కమిటీ సభ్యులకు అందజేశారు. దేవస్థానం పునః నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి నారా లోకేష్ కు 20 వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య మాట్లాడుతూ శ్రీ రాములవార్ల కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, ఆ స్వామి యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడు మంత్రి నారా లోకేష్‌కు ఉండాలని కోరారు. భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక శక్తిని అందించేందుకు మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నట్లు



తెలిపారు. అందులో భాగంగా దేవస్థానంకు విరాళం ఇవ్వడంతో పాటు అవసరమైన కొంత స్థలంను కూడా సమకూర్చడం జరిగిందన్నారు. శ్రీ రాములవార్ల దేవస్థానం నిర్మాణానికి ప్రజలు, భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆలయ నిర్మాణంలో పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నాయకులు వాసా పద్మ, తిరువీధుల సతీష్, జంజనం వెంకట సుబ్బారావు, దామర్ల బిక్షారావు, చిన్నం శ్రీనివాసరావు, గుంటి మోహన్, బత్తుల శ్రీను, జంజనం సాంబశివరావు, దేవస్థానం కమిటీ అధ్యక్షులు మునగాల వెంకటరత్నం, ఉపాధ్యక్షులు కొల్లి హనుమంతురావు, ప్రధాన కార్యదర్శి బిట్రా దుర్గారావు, సహాయ కార్యదర్శి బట్టు మోహన్, సభ్యులు అడిగోపుల లక్ష్మీరామ్ కుమార్, జొన్నాదుల అశోక్, గోర్రె దుర్గారావు, కొల్లి సాయి, బోడ్డు గోవర్ధన్, దామర్ల వీరాస్వామి, ఇమ్మంది ఆదినారాయణ, దామర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మె ఆరవ రోజుకు చేరిక

**– భిక్షాటన చేసిన మున్సిపల్ కార్మికులు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, ఇతర కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది. మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో సందర్శించి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీం, నాయకులు ఆర్ పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు ఏ వెంకటస్వామి, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బి సామ్యూల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ హనుమంతరావు, నియోజకవర్గ మహిళా నాయకురాలు షేక్ మున్ని, జి జాన్ బాబు లు మాట్లాడుతూ న్యాయమైన మున్సిపల్ కార్మికుల కోరికలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరం నుండి కాంట్రాక్ట్ వర్కర్లుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడి వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మె చేస్తామని అన్నారు. పట్టణాలను, నగరాలను శుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా వారి పేరుతో ఉన్నతాధికారులు అవార్డులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. పట్టణాలు, నగరాలు శుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికులు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. అధికారులు



మాత్రం వారి సమస్యలను పరిష్కరించే స్థితిలో లేరని విమర్శించారు. ఆరు రోజులు గడుస్తున్న ఇంతవరకు పట్టించుకోవడంలేదని అన్నారు. న్యాయమైన వారి కోరికలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి మంగళగిరి పట్టణంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. హాస్పటల్ రోడ్డు, దేవస్థానం మీదగ మెయిన్ బజార్, సాదు సోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్, మిద్ది సెంటర్, హుస్సేన్ కట్టమీదగా గౌతమ్ బుద్ధ రోడ్డు చేరుకొని అక్కడ నుండి కార్పొరేషన్ కార్యాలయం వరకు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు కే శ్రీనివాసరావు, ఎం శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కేదార్నాథ్, పి రాము, వై శివ నాగేశ్వరరావు, కే వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న కన్నా





**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని కన్నా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలను ఎమ్మెల్యేకు అందించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు, నా దృష్టికి గృహ, పెన్షన్, వైద్యం, పలు సమస్యలు తీసుకొచ్చారని, సమస్యలకు తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. అందరి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరం అని జీవి



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ వినుకొండ శాసనసభ్యులు శ్రీ జీవీ ఆంజనేయులు అన్నారు వారి క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని పేరూరుపాడు గ్రామనికి చెందిన గరికపాటి పద్మకి చెక్‌నీ అందించిన అనంతరం ఆయన మాట్లాడరు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొప్పూడి శ్రీనివాస్ గ్రామ యూనిట్ ఇన్చార్జి కాసరగడ్డ హనుమంతరావు సీనియర్ నాయకులు కాట్ల వెంకటేశ్వర్లు రావూరి నరసింహారావు కాసరగడ్డ లింగయ్య కాట్ల రామయ్య బీసీ సెల్ అధ్యక్షులు పేరుసోమల పెద్దలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం పట్టణంలోని శివుని బొమ్మ సెంటర్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు శృతి వనం కోసం 6.8 ఎకరాల భూమిని కేటాయించి విగ్రహం ఏర్పాటు చేయడాన్ని ఆయన హర్షించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వ్యాపారస్తులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం వ్యాపారస్తులను హింసించి, అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం వ్యాపారులు ప్రశాంతంగా వ్యాపారం చేసుకునేలా సానుకూల విధానాలను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆర్యవైశ్య సంఘం నాయకులు సుబ్బారావు, ఊరా భాస్కరరావు, బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.



## గట్టు విజయ్ కుమార్‌ని పరామర్శించిన బలసాని




**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్:** ప్రత్తిపాడు మండల మాజీ మండల కన్వీనర్ గట్టు విజయ్ కుమార్ ను ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి బలసాని కిరణ్ కుమార్ పరామర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం గుంటూరులోని లలిత సూపర్ స్పెషలాటి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గట్టు విజయ్ ను పరామర్శించిన ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మీకు, మీ కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని దైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక సాధికారతకు విరాళం




**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని జంపాల వెంకటేశం చౌదరి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కు దుగ్గిరాల వాస్తవ్యులు. దోస్త్ సభ్యులు పి ఫోర్ కమిటీ మెంబర్ జంపాల సుబ్బారావు బాలిక సాధికారత కు 10,000 రూపాయలను విరాళంగా అందజేశారు. బాలికా సాదికారతకు మరియు బాలికా విద్యకు తోడ్పాటును అందించేందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. ఎస్ శోభా దేవి.కి దోస్తు సభ్యులు ఎర్రమాసు. మృత్యుంజయ రావు విరాళమును అందజేశారు. బాలికా. సాధికారత కు విరాళము అందజేసిన జంపాల సుబ్బారావు కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థినులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా తెనాలిని తీర్చిదిద్దుదాం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్ లక్ష్మీపతి రావు తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలు సహకరించాలని కోరారు. కర్రీ పాయింట్ నిర్వాహకులు, హెూటల్ యజమానులు, ఫంక్షన్ హాల్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వినియోగిస్తున్నారని తెలిపారు. వీటి ద్వారా ఆహార పదార్థాలు విషతుల్యమౌవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం ప్రతి రోజు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద నుండి ర్యాలీ ప్రారంభమై గాంధీ చౌక్, బోసు రోడ్డుల మీదుగా చిట్టి ఆంజనేయ స్వామి గుడి వరకు కొనసాగుతుందని చెప్పారు. దీంతో పాటు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక తదితరులు పాల్గొంటారని తెలిపారు. ప్లాస్టిక్ రహిత పట్టణ నిర్మాణం కోసం పుర ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజా సంఘాలు, స్వచంధ సంస్థలు, అధికారులు సహకరించాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ – 2025 తెనాలి పురపాలక సంఘం రాష్ట్రంలో 27 వ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన నివారణలో ఈ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు. దేశవ్యాప్త 547 వ ర్యాంక్ సాధించినట్లు చెప్పారు. ఘన వ్యర్థాల నిర్వహణలో మొదటి స్టార్ రేటింగ్ సాధించినట్లు చెప్పారు. ఆయా విభాగాల్లో పురపాలక సంఘం మెరుగైన ఫలితాలు సాధించేందుకు పుర ప్రజల సహకారం ఎంతో అవసరమని స్పష్టం చేశారు.

# అభివృద్ధికి, సంక్షేమానికి టిడిపి బ్రాండ్ అంబాసిడర్

– మూడున్నర కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు







**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** అభివృద్ధికి, సంక్షేమానికి చంద్రబాబు,టిడిపి బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో మూడున్నర కోట్ల రూపాయలతో రోడ్ల శంకుస్థాపన,ప్రారంభోత్సవ కార్యక్రమాలు హెూంమంత్రి అనిత విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ ఎమ్మెల్యే ప్రవీణ్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ అయిదు సంవత్సరాలు పాటు తిరోగమన పాలన చేశారన్నారు. వైఎస్ఆర్సిపి దౌర్జన్యాన్ని దాడుల్ని రాష్ట్ర ప్రజలు సహించరన్నారు. మరలా వైసిపి అధికారంలోనికి రాకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మరియు పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పెదకూంపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి మంత్రుల సహకారంతో కృషి చేస్తానన్నారు. 1.50 కోట్ల రూపాయలతో నిర్మించిన జలాలపురం రోడ్డును మంత్రుల ప్రారంభించారు. 2 కోట్ల రూపాయలతో కంభంపాడు నుండి ఉంగుటూరు వరకు తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన మంత్రులు చేపట్టారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించిన మంత్రులు, ఎమ్మెల్యే నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెన్నా సాంబశివరెడ్డి, పఠాన్ నూర్జహాన్ టిడిపి జిల్లా కార్యదర్శి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య , ఖమ్మంపాడు టిడిపి నాయకులు మాదినేని సుబ్బయ్య, ఏ కృష్ణ, ఎం వెంకట్రావ్, కే పద్మ, వై సురేష తోపాటు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్లిష్ట గుండె సమస్యలకు నూతన పరిష్కారం కనుగొన్న కెఎల్‌యు పరిశోధనా విద్యార్థిని




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విధ్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి శుక్రవారం తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం సాంప్రదాయ మొక్కల నుండి గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు ఔషధాలు తయారు చేయవచ్చుననే నివేధికను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. అందుకు గాను శ్రేయ కొసనం కెఎల్ ఫార్మసీ కళాశాల నుండి పిహెచ్ డి డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా–రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్ అనే తన థీసిస్‌కు గాను కెఎల్ యు ఫార్మసీ కళాశాల వారు శ్రేయ కొసనమ్ కు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుండి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ–లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్9సి2 సెల్ నమూనాలలో ప్రయోగాత్మక ధ్రువీకరణతో గణన అంచనాను కలపడం ద్వారా, ఆమె పని అనువాద, బహుళ విభాగ విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమగ్ర అధ్యయనం సాంప్రదాయ వైద్యం, ఆధునిక ఔషధ శాస్త్రాన్ని వారధిగా చేసుకుని, సంక్లిష్ట గుండె పరిస్థితులను లక్ష్యంగా చేసుకుని మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన దిశలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ ఫార్మసీ కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర అభినందించారు.

## రాష్ట్రంలో రెండవ, జిల్లాలో ఫస్ట్ పిహెచ్‌సీ. డాక్టర్ ప్రసాద్



**మాచవరం , మేజర్ న్యూస్ :** ప్రజలకు రోగులకు సకాలంలో సేవలు అందించడంలో మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో పలనాడు జిల్లాస్థాయిలోమొదటి స్థానంలో నిలిచారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రసాద్ తెలిపారు. మీడియా మిత్రుల సహకారంతో మరియు మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిల ప్రోత్బలంతో మెడికల్ టీం ఈ ఘనత సాధించింది అన్నారు ఇంత ఘనత సాధించడానికి కృషిచేసిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ లు సూపర్వైజర్ సిబ్బంది సచివాలయం లో ఆశ వర్కర్లు సిహెచ్వోలు మె రుగైన పనితనం వల్లే ఇది సాధ్యమైంది అన్నారు ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం ప్రతి ఒక్కసిబ్బందికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం జిల్లా స్థాయిలో మొదటి స్థానం రావడం పట్ల మండల ప్రజా ప్రతినిధి కూడా ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు రోగులకు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి వారందరికీ సేవలు అందించిన మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మునుముందు రాష్ట్రస్థాయిలో ముందుండాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## శాకాంబరీ అవతారంలో శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకూరపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారు శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం అంకమ్మ తల్లి వారిని శాకాంబరీ దేవిగా అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో ఆకు కూరలతో అలంకరించి విశేష పూజలను నిర్వహించారు. అమ్మవారికి పొంగల్ల నివేదన గావించారు. శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం కమిటీ అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీధర్ ,ఉపాధ్యక్షుడు దుప్పటి చిన్న బాబు, కార్యదర్శి కర్ణం శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారిని శాకంబరీ దేవిగా కొలుచుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఇక మీదట కూడా ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో భక్తి ప్రపత్తులను పెంపొందించడంతోపాటు, రాబోయే తరాలవారికి కూడా సంస్కృతి సాంప్రదాయాలను అలవరసరంలో తోడ్పడ తాయని పేర్కొన్నారు. భజన మాస్టర్ పరమేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ భక్త సమాజాల వారిచే భజనా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఆకట్టుకున్న కెనాన్ ఎక్స్పో ప్రదర్శన

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఫోటోగ్రఫీ మధురమైన జ్ఞాపకాలను మరల మరల గుర్తుకు తెచ్చే ఒక గొప్ప సాధనం. ఫోటోలు తీయడం ద్వారా జీవితంలో గడిపిన క్షణాలను, సంతోషకరమైన సమయాలను, ముఖ్యమైన వ్యక్తులను, ప్రదేశాలను ఎప్పటికీ గుర్తుంచుకోవచ్చు. వాటిని చూసిన ప్రతిసారి ఆ జ్ఞాపకాలు మన కళ్ళ ముందు కదలాడుతుంటాయి. అటువంటి ఫోటోగ్రఫీ లో నిష్ణాతులైన గోటోగ్రాఫర్స్ ను ఒకటి చేస్తూ తెనాలి వీడియో గ్రాఫర్స్ అండ్ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కేనన్ ఎక్స్పో నిర్వహించారు. స్థానిక కొత్తపేట ఎన్జీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి వచ్చిన కేనన్ అధ్యాపకులు మాస్ట్రో దనిశెట్టి రాంబాబు ముఖ్య అతిధిగా పాల్గున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఫోటోగ్రఫీ లో మెళకువలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని వర్ధమాన ఫోటోగ్రాఫర్లకు ఆయన సూచించారు. ఉదయం నుంచి ప్రారంభమైన శిక్షణ శిబిరంలో ప్రముఖ మోడల్స్ ఫోటోలను అందంగా చిత్రీకరించారు. ఊహించిన రీతిలో పలు రాష్ట్రాల నుంచి ఫోటోగ్రాఫర్లు పాల్గొని తమకున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారని తెనాలి వీడియో గ్రాఫర్స్ అండ్ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శుద్ధపల్లి సాంబశివరావు తెలిపారు. కార్యదర్శి వి మణికాంత్ మాట్లాడుతూ మధురమైన తీపి జ్ఞాపకాలను, భావోద్వేగాలను,



అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి ఫోటోగ్రఫీ మంచి మార్గమన్నారు. ఫోటోగ్రాఫర్ తీసిన ఫోటోలను చూసినప్పుడు ఆ క్షణాలను వాటితో ముడిపడిన భావోద్వేగాలను మరల అనుభవించవచ్చని మణికాంత్ తెలిపారు ఫోటోగ్రఫీ కేవలం ఒక హాబీ మాత్రమే కాదని అది జ్ఞాపకాలను సృష్టించే పంచుకునే ఒక శక్తివంతమైన సాధనం అన్నారు. అటువంటి ఫోటోగ్రఫీ ఎక్స్పోను తెనాలిలో నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. ఎక్స్పో లో కేనన్ వీడియో కెమెరాలు, స్టిల్ కెమేరాలను ఉచితంగా సర్వీసింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో తెనాలి వీడియో గ్రాఫర్స్ అండ్ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి సిహెచ్ శేఖర్ సభ్యులు ఏ మహేష్ కారుమంచి సునీల్ సందీప్ కే గౌతం ఎస్ సాయి వాణి సుబ్రహ్మణ్యం రాంబాబు కోకాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ నూతన ప్రారంభం





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం జొన్నలగడ్డలో నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హాజరై, స్కూల్‌ను అధికారికంగా ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, "చెన్నుపాటి ఇండో అమెరికన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రారంభం ఈ ప్రాంతంలో విద్యా, ఔషధ రంగాలకు కొత్త ఊపిరి లభిస్తుంది. ఈ సంస్థ ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడంతో పాటు, ఫార్మసీ రంగంలో నైపుణ్యం గల నిపుణులను తయారు చేయడం జరుగుతుంది," అని అన్నారు. ఈ స్కూల్‌లో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ల్యాబ్‌లు, లైబ్రరీ, మరియు అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది అందుబాటులో ఉన్నారు. సంస్థ యాజమాన్యం ప్రకారం, ఈ విద్యా సంస్థలో బి. ఫార్మసీ, డి. ఫార్మసీ వంటి కోర్సులు అందించబడనున్నాయి, మరియు విద్యార్థులకు గ్లోబల్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, విద్యావేత్తలు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, అలాగే ఫార్మసీ రంగంలో పరిశోధన మరియు అభివృద్ధికి ఊతం లభిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవం జొన్నలగడ్డ గ్రామంలో విద్యా రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది, మరియు ఈ ప్రాంతంలోని విద్యార్థులకు అధునాతన విద్యా అవకాశాలను అందించడంలో కీలక పాత్ర పోషించనుంది.

# ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతిపౌరుడి న్యాయమే కూటమి ధ్యేయం: చీఫ్ విప్ జీవీ

**– ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**వినుకొండ మేజర్ న్యూస్:** ప్రతి ఇంటికీ సంక్షేమంతో పాటు ప్రతిపౌరుడికి న్యాయమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, ఆ దిశగానే ప్రజాదర్బార్‌ల ద్వారా గణనీయమైన మార్పు తీసుకుని వస్తున్నామన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వినుకొండ నియోజకవర్గం లోని ప్రతి అధికారి అర్జీలు తిరిగి రాకుండా.. పరిష్కారమే అజెండా కావాలన్న లక్ష్యంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. వినుకొండలోని చీఫ్ విప్ కార్యాలయం లో శుక్రవారం ఆయన నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. వివిధ సమస్యలపై 185 అర్జీలు వచ్చాయి. అవన్నీ ఓపికగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యుత్, రెవెన్యూ సమస్యలు, పింఛన్లు సహా తదితర అంశాలకు సంబంధించి ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. వాటిల్లో అప్ప టికప్పుడే



కొందరి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే పరిష్కారించాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడకు వచ్చే విజ్ఞప్తులపై అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసానికి ఎలాం



టి ఇబ్బంది వాటిల్లకుండా చూడాలని కోరారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు తమ బాధలు చెప్పడానికి ఎక్కడికీ వెళ్లలేక విసిగిపోయారని, ఇప్పుడు తలుపు తట్టగానే స్పందించే ప్రభుత్వాన్ని చూసి ఆశతో ముందుకు వస్తున్నారని అభిప్రాయపడ్డారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ కమిషన్ అలసత్వం..... బిసి సంఘాలు ఆగ్రహం వ్యక్తం

**– బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు**
**– బిసి సమస్యల పరిష్కారానికి బీసీ కమిషన్ చైర్మన్ కృషి చేయాలి**

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:** విజయవాడకు వచ్చిన జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్ రాజ్ గంగారాం అహిర్ పర్యటన గురుంచి బీసీ సంఘాలకు అన్నింటికీ తెలియజేయవలిసిన బాధ్యత బీసీ కమిషన్ కి ఉందని బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ ఓబీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ పావులూరి హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అరండల్ పేట కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పావులూరి హనుమంతరావు మాట్లాడుతూ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ రాష్ట్రానికి వచ్చినప్పుడు బీసీ కమీషనర్ కార్యాలయం అన్ని బీసీ సంఘాలకు తెలియజేయల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. జాతీయ బీసీ కమిషన్ ఆంధ్ర రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో బీసీల సమస్యలు మరియు ముఖ్యంగా బీసీల సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న అనేక బీసీ సంఘాలు బీసీ నాయకులు ప్రతినిధులు ఎదురుచూస్తున్న సందర్భంలో ఎటువంటి సమాచారం లేకుండా అనధికారిక కార్యక్రమాన్ని అధికారిక కార్యక్రమంగా మార్చి కేవలం కొంతమంది బీసీ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి నామమాత్రంగా నడపటం సమంజసం కాదని హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బీసీ సంఘాల బీసీ నాయకుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్రంలో 52 శాతం పైబడి ఉన్న బీసీలు దుర్మార్గంగా అనిచివేయబడుతున్నారని ముఖ్యంగా ఉద్యోగుల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు లో అన్యాయం జరుగుతుందని ప్రమోషన్ ఇచ్చే విధానములో తీవ్రమైన జాప్యం జరుగుతూ, ఇతర సామాజిక వర్గంలోని జూనియర్ అధికారులను హెచ్వోడీలుగా పెట్టడం జూనియర్ అధికారులు ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ముఖ్యంగా బీసీ విద్యార్థుల భవిష్యత్తుపై బీసీ హాస్టల్లో, మౌలిక సదుపాయాలు కల్పన, పౌష్టికాహారం, పౌచికాహారం బీసీ చైర్మన్ ల ఏర్పాటు వంటి అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సందర్భంలో ఇటువంటి సంఘటన జరగటం బాధాకరమని అన్నారు. ముఖ్యంగా అనేక సంవత్సరాలు సుదీర్ఘ బీసీ సంఘాల పోరాటం అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో నేషనల్ బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించడం జరిగిందని అటువంటి చట్టబద్ధత కలిగిన బీసీ కమిషన్ బీసీల యొక్క సమస్యలను పరిష్కరించటం వారి సమస్యలను వినటంలో విఫలమైందని అన్నారు.



గత వైసీపీ ప్రభుత్వంలో అ-ర్హత ఉన్న బీసీలను ప్రక్కన పెట్టి అర్హత లేకపోయినా రెడ్డి సామాజిక వర్గనికే ప్రమోషన్స్ లో లబ్ది చేకూరే విధంగా మాత్రమే నిర్ణయాలు తీసుకున్నారని, ఇప్పటికి బీసీలకు ఉన్న రిజర్వేషన్స్ అమలు చెయ్యటం లేదని, ఇంకా బీసీలకు చాలా సమస్యలు ఉంటే బీసీ కమిషన్ పట్టించుకోక పోవటం లేదని ఇక అటువంటప్పుడు బీసీ కమిషన్ ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా నేషనల్ బీసీ కమిషన్ మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటన లో అందరికీ ముందుగా తెలియజేసి బీసీల సమస్యలను పరిష్కరించడం తోపాటు వారి అభివృద్ధి అభ్యున్నతికి కృషి చేయాలని హనుమంతరావు కోరారు. ఈ సమావేశంలో బాబ్జి నంద, ప్రజాపతి, బీసీ వేదిక నాయకులు, అన్నవరపు నాగ మల్లేశ్వరరావు, నాని ముదిరాజ్, శాలివాహన సంఘ నాయకులు ప్రజాపతి, తదితరులు పాల్గొన్నారు.

# రాజుపాలెం ఎస్సై ప్రవర్తనకు నిరసనగా ధర్నా

**– న్యాయం కోసం వచ్చిన వారిపై ఎస్సై జులుం**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన అతను నందివెలుగు గ్రామానికి చెందిన అమ్మాయిని 13 ఏళ్ల క్రితం పెళ్లి చేసుకున్నాడు. అతనికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. తర్వాత అతను అక్రమ సంబంధం పెట్టుకుని అతని భార్యని వేధించడం ప్రారంభించాడు. అమ్మాయి తరపు బంధువులు రాజుపాలెం పోలీస్ స్టేషన్ లో న్యాయం అడగడానికి వచ్చిన వారిపై ఎస్ఐ జలుం ప్రదర్శించారు. ఒక మహిళకు గాయాలు కూడా అయ్యాయి దీనికి నిరసనగా అమ్మాయి తరఫు బంధువులు, రాజుపాలెం రోడ్డుపై ధర్నాకు దిగారు.

# ఘనంగా శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**పెద్దకూరపాడు మేజర్ న్యూస్:** పెదకూరపాడు శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని శుక్రవారం గ్రామ పెద్దలు మాజీ క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాలరావు, జిల్లా టిడిపి కార్యదర్శి అర్తిమల్ల రమేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావుల ఆశీస్సులతో ఘనంగా నిర్వహించారు. శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా బెల్లంకొండ శ్రీధర్, ఉపాధ్యక్షులుగా దుప్పటి చిన్న బాబు, కార్యదర్శి గా కర్ణం శ్రీనివాసరావు, కోశాధికారిగా అత్తిపట్ల వీరాంజనేయులు, కమిటీ సభ్యులుగా బెల్లంకొండ శశి కుమార్ ,దర్శి నరేంద్ర కుమార్ ,అర్తిమల్ల రత్నబాబు, సుంకర సురేష్, రాచమంటి కోటేశ్వరరావు ,ఉన్నవ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సిద్దేశ్వర రావు, బెల్లంకొండ వెంకట్రావు, వడ్లమూడి భద్రయ్య ,బెల్లంకొండ కోటేశ్వరరావు ,కడియాల శ్రీనివాసరావు, తాళ్లూరి అశోక్, తలకొండపాటి ముసలయ్యలచే గౌరవ అధ్యక్షులైన బెల్లంకొండ రాంగోపాలరావు, అర్తిమల్ల రమేష్ లు ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాలయ కమిటీ సభ్యులందరినీ దృశ్యాలవాళ్లతో పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. గ్రామ పెద్దలను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ రావు, రమేష్ లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక కాబడిన



కమిటీ సభ్యులందరూ ఆలయ నిర్వహణను నిష్పక్షపాతంగా రాగద్వేషాలకు అతీతంగా స్వార్థ ప్రయోజనాలను పక్కనపెట్టి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీధర్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలు తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని అమ్మవారి సేవలో కృతార్థుడను అవుతానని తెలిపారు. ప్రమాణస్వీకారం అనంతరం విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ గావించారు.

# లలితా పీఠంలో ఘనంగా ఆషాడం సారే

**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు శివారు చౌడవరం లలితా పీఠంలో శుక్రవారం అమ్మవారికి ఆషాడ మాస సందర్భంగా సారే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాలనీ వాసులు, లలితా పీఠ భక్తులందరూ కలిసి అమ్మవారికి వైభవంగా ఊరేగింపుగా ఆషాడ సారె సమర్పించినారు. ఈ సందర్భంగా పీఠం వ్యవస్థాపకులు మేళ్లచెరువు సుబ్రహ్మణ్య శర్మ (శర్మాజీ) అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 7



# స్వచ్ఛ సర్వేక్షన్‌లో గుంటూరు చరిత్ర సృష్టించింది

## జిల్లా కలెక్టర్ ప్రశంసలు



**గుంటూరు, మేజర్ న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షణ్ లో గుంటూరు నగరపాలక సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధంగా జాతీయ స్థాయిలో అత్యుత్తమ అవార్డ్ లను సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో గుంటూరు నగరానికి అత్యుత్తమ అవార్డ్ వచ్చిన సందర్భంగా శుక్రవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసులు కలెక్టర్ ని క్యాంప్ కార్యాలయంలో కలిసి వారి చేతుల మీదుగా అవార్డ్, మెమోంటోలను అందుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ సర్వేక్షణ్ అవార్డ్ ల్లోగుంటూరు నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ 2024-25లో దేశంలోని 23 నగరాల్లో ఒకటిగా నిల్వడం అభినందయనీయమన్నారు. జాతీయ స్థాయిలో గుంటూరు అవార్డ్ సాధించడంలో మేయర్, కమిషనర్ ల మార్గదర్శనంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజారోగ్య కార్మికుల సమిష్టి కృషి ప్రదానమైనదని పేర్కొన్నారు. ప్రస్తుతం అందిన అవార్డ్ రానున్న కాలంలో నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యాన్ని, ఆరోగ్యకరమైన వాతావరణంను అందించడానికి మరింత ప్రోత్సహంగా ఉంటుందన్నారు. అనంతరం ఒక జిల్లా – ఒక ఉత్పత్తి కేతగిరిలో గుంటూరు మిర్చికి జాతీయ స్థాయిలో లభించిన అవార్డ్ ని అందుకున్న జిల్లా కలెక్టర్ కు కమిషనర్, అదనపు కమిషనర్లు అభినందనలు తెలిపారు.

# జాతీయస్థాయిలో గుంటూరు నగరానికి ఖ్యాతి ఎంతో గర్వకారణం

## నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

## ఈ అవార్డు ప్రజారోగ్య కార్మికులకే అంకితం



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్:** స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన “సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ 2024-25” పోటీల్లో గుంటూరు నగరపాలక సంస్థకు లభించిన ప్రతిష్టాత్మక అవార్డు నగర ప్రజలు , ప్రజారోగ్య కార్మికులకే అంకితమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గుంటూరు నగరానికి జాతీయ స్తాయిలో అవార్డ్ అందిన సందర్భంగా శుక్రవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగర మేయర్ మరియు కమిషనర్లు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, జాతీయ స్తాయిలో గుంటూరు నగర ఖ్యాతిని చాటడంలో అధికారులు, ప్రజారోగ్య కార్మికుల కృషితో పాటు ప్రజల భాగస్వామ్యం తోడ్పడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నాయకత్వంలో యన్.డి.ఎ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెడుతుందని, వారి స్ఫూర్తితో గుంటూరు యం.పి మరియు కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సూచనలతో గుంటూరు నగరాన్ని సమగ్రాభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామన్నారు. అతి తక్కువ కాలంలో గుంటూరు నగరంలో జాతీయ స్తాయిలో ర్యాంకు సాధించడం పట్ల ఇండోర్ అధికారులు కూడా వివరాలడిగి తెలుసుకున్నారన్నారు. అవార్డు అందిన స్ఫూర్తితో గుంటూరు నగరంలో వీధి దీపాలు, పారిశుధ్యం మెరుగుదల, త్రాగు నీటి సరఫరా, మౌలిక వసతుల కల్పన ద్వారా సమగ్రాభివృద్ధి చేసుకుంటానికి కృషి చేస్తామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పాటు చేసి 10 ఏళ్లు నిండిన సందర్భంగా దేశంలో గతంలో ర్యాంక్ లు వచ్చి, ప్రస్తుతం స్వచ్ఛత ప్రమాణాల్లో ఉన్నత స్థానంలో నిలిచిన 23 నగరాలను సూపర్ స్వచ్ఛ లీగ్ నగరాలుగా ప్రకటించిందని, వాటిలో 3 నుండి 10 లక్షల జనాభా లోపు నగరాల్లో గుంటూరు నగరపాలక సంస్థ నిలిచిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, స్టేక్ హెూల్డర్స్ మరియు ప్రజారోగ్య కార్మికుల సమిష్టి భాగస్వామ్యం, కృషి తోనే గుంటూరు నగారానికి జాతీయ స్తాయిలో గుర్తింపు లభించిందన్నారు. జియంసి పరిధిలో ప్రత్యేకించి ప్రజారోగ్య విభాగంలో కార్మికుల క్రమబద్దీకరణ, పారిశుధ్య మెరుగుదలకు అవసరమైన వస్తువులు, వాహనాలను అందుబాటులోకి తీసుకురావటం, మెరుగైన పర్యవేక్షనకోసం శానిటరీ డివిజన్ల పెంపు ద్వారా, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సూచనలతో మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. నగరంలో వ్యర్ధాల నిర్వహణ ద్వారా ప్రస్తుతం సాధించిన స్తానాన్ని నిలబెట్టుకోవడంతో పాటు నగరాన్ని ప్లాస్టిక్ రహిత, సుందర, పరిశుభ్ర నగరంగా తీర్చి దిద్దుకోవడంలో అధికార యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. త్వరలో జియంసి పరిధిలో సి అండ్ డి వెస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్, యస్.టి.పి, వెండింగ్ జోన్ల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# టెండర్ దశకు చేరిన ఇన్నర్ రింగ్ రోడ్డు ఫేజ్ - 3

## ఈ ప్రొక్యూర్మెంట్ టెండర్లను ఆహ్వానిస్తూ అధికారిక ప్రకటన

## రూ. 48 కోట్ల నిధులతో ఫేజ్-3 రహదారి నిర్మాణానికి టెండర్ ప్రకటన



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణం నా ప్రజలకు, గుంటూరు రవాణా అభివృద్ధిని మలుపుతిప్పే రహదారి అవుతుంది. ఇది కేవలం రోడ్ కాదు ం గుంటూరు యొక్క ప్రగతికి పునాది.” అని కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు నగర అభివృద్ధికి మరొక కీలక అడుగుగా ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్ – 3 నిర్మాణం వేగంగా ముందుకు సాగుతోంది. రూ. 48 కోట్ల అంచనా వ్యయంతో జరుగనున్న ఈ ప్రాజెక్టుకు సిఆర్డిఏ ఇటీవలే అనుమతులు జారీ చేసింది. ఇప్పుడు అధికారికంగా ఈ పనుల కోసం ఈ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. ఈ నేపథ్యంలో పెమ్మసాని ఆయన తన ఆనందం వెలిబుచ్చారు. జూలై 18 నుంచి ఆగస్టు 1 వరకు టెండర్ దాఖలు ప్రక్రియ కొనసాగనుంది. ఈ నిర్మాణం పూర్తయిన తర్వాత JKC కాలేజీ రోడ్ (స్వర్ణభారతి నగర్) నుంచి పెదపలకలూరు రోడ్ వరకు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి పూర్తి అవుతుంది. ఈ రహదారి ప్రధానంగా పల్నాడు వైపు నుంచి గుంటూరు వైపుగా వచ్చే ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయడంలో ఉపయోగపడనుంది. పెమ్మసాని గారు గతంలో ఎన్నోసార్లు ఈ ప్రాజెక్టు పురోగతి గురించి అధికారులతో కలిసి సమీక్షించారు. నష్టపరిహార సమస్యలు, భూ స్వాధీనం వంటి సవాళ్లను అధిగమించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రూ. 6.73 కోట్ల నష్టపరిహారాన్ని ప్రజలకు చెల్లించేందుకు ఆయన చొరవ తీసుకున్న విషయం తెలిసిందే. ఈ యావత్ ప్రక్రియకు తోడ్పడిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి రామాంజనేయులు గారికి, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ గారికి, సిఆర్డిఏ అధికారులకు, జిఎంసి అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.


శుభా... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777


### చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** శంకర్ విలాస్ వంతెన విస్తరణలో భాగంగా భూసేకరణకు అంగీకరించిన షాపుల యజమాను లకు పరిహార చెక్కులను 5మందికి రూ.25.50 లక్షలను ఎమ్మెల్యే గళ్లా మాధవి గ శుక్రవారం పంపిణీ చేశారు.



### నీట మునిగిన విత్తనం నాటిన వరి పొలాలు



**గుంటూరు, మేజర్ న్యూస్:** గత రెండు రోజుల నుంచి కురిసిన భారీ వర్షానికి కాకుమాను మండలంలో పలు ప్రాంతాల్లో వెదర్ పద్ధతిలో విత్తిన వరి చేలు వర్షపు నీటికి మునిగాయి. గురువారం మధ్యాహ్నం శుక్రవారం ఉదయం ఈ భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి కాకుమాను మండ లం లోని కొండబాలవారి పాళెం, చినలింగాయపాళెం, వల్లురు, లింగంగుంటపాళెం గ్రామాలలోని వరి విత్తనాలు వెధ పెట్టిన పొలాలు పూర్తిగా నీట మునిగాయి ఈ గ్రామాలలో దాదాపు పొలాలు మొత్తం ఎదలు పెట్టడం పూర్తి అయినది మునిగిన పొలాలలోని నీటీని బయటకు పంపే పనులలో రైతులు నిమగ్నం అయ్యారు.